# U.T.F ; A.P.T.F.(1938) సంయుక్త (అపవిత్ర) కరపత్రానికి P.R.T.U ఖండన

# సమ్మెలో పాల్గొనక పోగా, పాల్గొనిన వారిని దౌర్భాగ్యులుగా అభివర్ణిస్తారా !

ఉపాధ్యాయ మిత్రులారా !

పాలు నీళ్ళులా కలసి పోయి ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి పథంలో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రెండుగా చీల్చాలని కాంగ్రెస్ నేతృత్వం లోని కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో, రాష్ట్రంలోని N.G.O లు, R.T.C. కార్మికులు సమ్మెకు వెళ్ళిన తరుణంలో, ఉపాధ్యాయులుగా తమ వంతు బాధ్యతగా 13 జిల్లాల ఉపాధ్యాయులను ఏకతాటి పైకి తీసుకొచ్చి, సంఘాలకు అతీతంగా పద్ధతి ప్రకారం C.S కు నోటీస్ ఇచ్చి సమ్మెలోకి వెళ్ళిన ఉపాధ్యాయులను, నెల్లూరు జిల్లా D.E.O. ప్రోద్బలంతో సమ్మెలోని వెళ్ళినట్లు, వెళ్ళిన వారు ఆయన అనునయులుగా వర్ణిస్తూ 10 శాతం కూడా సమ్మెలోనికి రాలేని దౌర్భాగ్యులుగా U.T.F, A.P.T.F. (1938) ఉపాధ్యాయ సంఘాలు అభివర్ణించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం.

సమ్మె పట్ల, సమైక్యత పట్ల, రాష్ట్ర అభివృద్ధి పట్ల, సీమాంధ్ర ప్రయోజనాల పట్ల, ప్రజల బాగోగుల పట్ల, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మికుల నిబద్ధత పట్ల, విద్యార్థుల త్యాగాల పట్ల ఈ రెండు సంఘాల వైఖరి ఏమిటో తేటతెల్లమై పోయింది. అంతిమ ఫలితం ఏమైనప్పటికి తమ బాధ్యతను గుర్తెరిగి ప్రజాభీష్టం మేరకు తేది 22-08-2013 నుంచి సమ్మెలోకి వచ్చిన ఉపాధ్యాయులు ఇచ్చిన మాట ప్రకారం సెలవు పని దినములలో పని చేయడం కష్టమైనా ఇష్టంగా పని చేసారు, పని చేస్తూనేవున్నారు.

అసలు ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలని అభిప్రాయం ప్రకటించిన ఏకైక రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్న మీరు, సమైక్య ఉద్యమంలో ఎందుకు వెనుకబడ్డారో ఉపాధ్యాయులకు తెలియజేయలేక పోవడమే మీ దౌర్భాగ్యస్థితికి అసలైన కారణం. 10 శాతం కూడా లేని (మీ ఊహ) ఉపాధ్యాయులు ప్రారంభించిన సమ్మెలో మధ్యలో పాల్గొన్న మీరు ఆ 10 శాతం ఉపాధ్యాయులు సమ్మె విరమించిన రోజే మీరూ విరమించడం మీ దిగజారుడు తనానికి నిదర్శనం. ఆ 10 శాతం ఉపాధ్యాయులు పోరాడి తెచ్చుకొన్న జీ.వో. 67 ప్రకారం మీరు జీతాలు తీసుకోవడం, ఆ10 శాతం ఉపాధ్యాయులు చేసుకున్న అగ్రిమెంటు R.C.31 ప్రకారం సమ్మె పనిదినములలో మొదటి నుంచే పని చేయడానికి (సమ్మెలో వెనుక పడినప్పటికి) ముందుకు రావడం, 33 పని దినములు కాక మునుపే జీ.వో. 67 తో మాకు పని లేదు R.C .375 అసలైన జీ.వో. అనీ, అదే మాకు శ్రీరామరక్ష అనీ, ఉపాధ్యాయులలో విభజన రాజకీయాలకు తెరలేపి కొంత మంది ఉపాధ్యాయులను బడికి వెళ్ళొద్దంటూ తొండి ఆటకు ఉపక్రమించడం, ఉపాధ్యాయుల పట్ల మీ కపట ప్రేమకు పరాకాష్ట.

సమైక్య రాష్ట్రానికి పునాదిగా మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రాణాలు అర్పించిన స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు పుట్టిన ఈ సింహపురిలో ఆ మహానుభావుడు తప్ప వేరే జెండాలకు, అజెండాలకు (సమైక్యం తప్ప) తావులేని పున్నమి వెన్నెల వలె తెల్లటి సమైక్య జెండాలతో నిండుగా రెపరెపలాడుతున్న A.C. స్టేడియానికి సింహ గర్జన సభ ముగింపు సందర్భంగా, జాతీయ గీతాలాపన సమయంలో, త్రాగే నీళ్ళలో విషం కలిపినట్లు ఎటువంటి అజెండా (సమైక్యం) లేని ఎర్రజెండాలు (U.T.F) పట్టుకుని ప్రవేశించడం మీ నీచ రాజకీయాలకు నిదర్శనం.

సమైక్య ఉద్యమంలో పాఠశాలలు మూతపడితే ఉద్యమ తీవ్రత ప్రజలకు అర్థమై (ముఖ్యంగా పల్లె ప్రాంతాలలో) స్వచ్ఛందంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొంటారని భావించి, ముందుగా సమ్మెలోనికి వెళ్ళి (R.T.C.బస్సులు, హాస్టళ్ళు మూతపడ్డప్పుడు) పాఠశాలలను మూయించిన ఉపాధ్యాయులను D.E.O. తాబేదారులతో పోల్చిన మీకు, నిబద్ధతగా తేది 20-10-2013 నుండి సెలవు పనిదినాలలో ఉపాధ్యాయులు పని చేయడం మీ కళ్ళకు కనిపించడం లేదా ? ఇచ్చిన మాటకు కట్టుబడి సెలవు పనిదినాలలో పని చేయాలని, ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మేము D.E.O. ను సమర్థిస్తే, దానికి లేనిపోని కథలు అల్లి ఉపాధ్యాయుల హక్కులకు మీరు వ్యతిరేకమని, D.E.O. తాబేదారులని ప్రచారం చేస్తారా? జీ.వోలను అమలు చేయాలని మేము మాత్రమే కోరామని డబ్బాలు కొట్టుకుంటారా.? జీ.వో .67 లో మీ సమ్మె తేది ప్రస్తావన లేదు కాబట్టి గుట్టుగా ఉన్నారుకాని లేకుంటే మా M.L.C.వల్లే జీ.వో.67 వచ్చిందని డబ్బాలు కొట్టుకొనేవారుకాదా?

(P.T.O)

జిల్లాలో అధికారులు మారినప్పడు మాత్రమే ఉపాధ్యాయ సమస్యలు గుర్తుకొచ్చే మీకు అవి అడ్డం పెట్టుకుని విద్యాశాఖను, విద్యాశాఖాధికారులను వివాదాలలోకి లాగి ధర్నాలు నిర్వహించి M.L.C లను ధర్నాకు తీసుకొచ్చి వారి సమక్షంలోనే ఆ శిబిరం నుండే అట్రాసిటి, నిర్భయ కేసులు పెట్టాలని ఉపాధ్యాయులను పురికొల్పడం మీకు వెన్నతో పెట్టిన విద్య కాదా? ప్రభుత్వ బదిలీ ఉత్తర్వులు పొందిన ఉపాధ్యాయులను ధర్నా శిబిరానికి పిలిపించుకుని వారి చేతనే ఉత్తర్వులకు వ్యతిరేక నినాదాలు ఇప్పించడం (మీ కార్యకర్తలు) మీకు పుట్టుకతో పునికి పుచ్చుకున్న కవచకుండాలలే కదా ! ప్రభుత్వ బదిలీలు పొందిన ఉపాధ్యాయులలో మీ ముఖ్యమైన కార్యకర్తలు లేరని చెప్పే దమ్ము, ధైర్యం మీకుందా? విద్యాశాఖాధికారి పనితీరుపై మీరు ఎప్పడు ధర్నాలు, ప్రెస్‌మీట్లు పెట్టినప్పడు ముందుండే మీ అనుబంధ సంఘం N.G.O. నాయకుడు మిమ్మలను ఎందుకు ముందుగా సమ్మెలోనికి తీసుకొని రాలేక పోయినాడో, మరి ఆయిన దౌర్భాగ్య స్థితి ఏమిటో ఉపాధ్యాయులకు కాస్త వివరించగలరా? రాజీనామాల విషయంలో ఆనం సోదరులపై ఒంటికాలుపై ఉండే ఆ నాయకుడు (మీ రాజకీయ నేపధ్యం) మీ M.L.C ల రాజీనామాలపై ఎందుకు పెదవి విప్పలేదు? మరి ఆయిన తాబేదారులెవరో కాస్తా జిల్లా లోని ఉపాధ్యాయులకు తెలియ జేస్తే మంచిది. జిల్లా విద్యాశాఖాధికారి బదిలీనే ఉపాధ్యాయ సమస్యల సర్వరోగ నివారిణి (జిందా తిలిస్‌మాత్) గా అభివర్ణించి నిత్యం ఉద్యమాలతో కాలం గడిపే మీకు ఈ రాష్ట్రం విడిపోతే వచ్చే సమస్యలు తెలియవా ?లేక తెలిసి కుడా ఉద్యమాన్ని నీరు కార్చడానికి సహకరించారా? తేది 22-08-2013 నే మీరు కూడా సమ్మె లోనికి వచ్చి వుంటే ఈ13 జిల్లాలలోని పాఠశాలలన్నీ సంపూర్ణంగా మూత పడి వుండేవి. మొత్తం ప్రజలు కూడా రోడ్డు మీదకు వచ్చేవారు. అప్పడు ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండేదేమో ? మీరు సమ్మెకు రానందువల్ల, లేటుగా వచ్చినందువల్ల సమ్మె ఫెయిలయిందని అదే రాష్ట్ర విభజనకు కారణం అయిందని భావించి మీరు గర్వపడవచ్చునేమో గాని ఉపాధ్యాయులు ఆచేదు నిజం తెలుసుకొనే రోజులు దగ్గరిలోనే ఉన్నాయి. ఆరోజు మిమ్మలను, మీ సంఘాలను కాపాడడం ఆ దేవుని తరం కూడా కాదు.

మేము P.R.T.U నెల్లూరు జిల్లా శాఖగా 13 జిల్లాలకు సంబంధించిన SUPS లో కీలకపాత్ర పోషించాము. మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ యస్. నాగేంద్రకుమార్ నెల్లూరు జిల్లా కన్వీనర్‌గా పనిచేసి సీమాంధ్ర భావోద్వేగాలకు అనుగుణంగా ఉపాధ్యాయులను సమ్మెలోనికి తీసుకుని రావడంలో ఒక గైడులా వ్యవహరించారు. సమ్మె అనంతరం విద్యార్థులకు సిలబస్ వల్ల, ఉపాధ్యాయులకు జీతాల వల్ల ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుని మా M.L.C. శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారి కృషితో జీ.వో. 67 తీసుకొచ్చాము.

ఏది ఏమైనప్పటికి ఈ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండేందుకు ఈ జిల్లాలో మాకు తగినంత సభ్యత్వం లేనప్పటికి మా వంతు నైతిక బాధ్యతగా 50 రోజులు సమ్మె చేశామని, సమ్మె అనంతరం విద్యార్థులు నష్టపోకుండా 33 సెలవు పనిదినాలలో పని చేశామని, చేయించామని, ఉపాధ్యాయులు నష్టపోకుండా సమ్మె కాలానికి జీతం యిప్పించడంలో కృషి చేశామని గర్వంగా చెప్పకుంటాము.

మరి మీరు సమ్మెకు లేటుగా వచ్చామని ఒకరు, అసలు రాలేదని మరొకరు, విద్యార్థుల సిలబస్‌కు ఉపయోగపడే సమ్మె పని దినాలలో పని చేయకుండుటలో సంఘాలుగా సమైక్యంగా నిలబడి ఉపాధ్యాయుల మధ్య విభజన తీసుకొచ్చి పాఠశాలలకు వెళ్ళొద్దని జీ.వో.లు లేకున్నా, కలెక్టర్‌గారు అందరిని SUPS గానే గుర్తించినా, మా సమ్మె ప్రత్యేకం అని చెప్పి ఉపాధ్యాయులకు అన్నం పెట్టె పాఠశాలలను మూయించడంలో సమర్ధవంతంగా పని చేసామని గర్వంగా చెప్పకుంటారో చూద్దాం.

ఉపాధ్యాయుల సమస్యలపై అధికారుల మీద పోరాటం చేయడంలో సందర్భోచితంగా పని చేస్తామే తప్ప అసందర్భోచితంగా కలుగజేసుకోవడం మా విధానం కాదు.

# PRTU

http://prtuspnlr.webnode.com

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ , ఆం.ప్ర.

మహేష్ గ్రాఫిక్స్ , కలువాయి. సెల్: 94 91 33 97 44